# ముందుమాట

రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులపై నిర్వహించిన తనిఖీ ఆధారంగా, భారత రాజ్యాంగంలోని 151 వ అధికరణాన్ని అనుసరించి గవర్నర్‌కు సమర్పించడం కోసం ఈ నివేదికను రూపొందించడం జరిగింది. ప్రజాపనులు, నీటిపారుదల శాఖలతో సహా వివిధ శాఖలపై నిర్వహించిన నియమపాలన తనిఖీ, పనితీరు తనిఖీ, ఇంకా స్వయంపాలక సంస్థల తనిఖీలలో వెల్లడైన ముఖ్యమైన అంశాలు ఈ నివేదికలో ఉన్నాయి.

ప్రభుత్వ వార్షిక పద్దులపై ఆడిటు పరిశీలనలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై విడిగా సమర్పిస్తున్న నివేదికలో ఉంటాయి. చట్టబద్ధమైన సంస్థలు, బోర్డులు, ప్రభుత్వ కంపెనీల తనిఖీల్లో వెల్లడైన విషయాలతో కూడిన నివేదికనూ, రెవెన్యూ రాబడుల మీద పరిశీలనలు గల నివేదికను కూడా విడిగా సమర్పించడం జరుగుతుంది.

ఈ నివేదికలోని అంశాలను పరిచయంచేసే మొదటి అధ్యాయంతో ఈ నివేదిక మొదలవుతుంది. ఈ అధ్యాయంలో, ఆడిటు పరిధిలోకి వచ్చే శాఖలు/సంస్థల వివరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాల తులనాత్మక స్థితి, ఆడిటుకి అధికారం కల్పించిన నియమాల ప్రస్తావన, ఆడిటు ప్రణాళిక - పరిధి, ఏడాది పొడవునా నిర్వహించిన ఆడిటులో వెల్లడైన కీలకమైన అంశాలు, ఇంకా, ఆడిటు నివేదికలపై తీసుకున్న చర్యల వివరాలు ఉన్నాయి. పనితీరు తనిఖీలలో కనుగొన్న విషయాలు రెండవ అధ్యాయంలోనూ, నియమపాలన తనిఖీలలో వెల్లడైన ముఖ్యమైన అంశాలు మూడవ అధ్యాయంలోనూ ఉన్నాయి.

2009-10 సంవత్సరంలో ప్రభుత్వ పద్దులపై మచ్చుకు జరిపిన తనిఖీ (టెస్ట్ ఆడిట్) లో వెల్లడైన విషయాలూ, అంతకుముందు సంవత్సరాల్లోనే ఆడిట్ దృష్టికి వచ్చి, గత నివేదికల్లో పొందుపరచలేక పోయిన అంశాలూ ఈ నివేదికలో ఉన్నాయి. 2009-10 తరువాతి కాలానికి సంబంధించిన అంశాలను కూడా అవసరమైన సందర్భాల్లో ఈ నివేదికలో పొందుపర్చడం జరిగింది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి ఆధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.